https://vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 శనివారం అక్టోబర్ 21-2023 https://vijayamdaily.com

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- ప్రభుత్వ పథకాలపై బీఆర్ఎస్ అభ్యర్థి గంపెడాశ
- భుజాలపై వేసుకున్న మంత్రి పువ్వాడ అజయ్
- ఆరు గ్యారంటీ కార్డులపై కాంగ్రెస్ అభ్యర్థికి భరోసా
- సీఎం రేసులో భట్టి.. అదే ఆయనకు శ్రీరామ రక్ష
- ప్రభుత్వ వ్యతిరేకత పైనే గంపెడాశలు పెట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థి
- తుమ్మల, పొంగులేటి జోష్‌తో కాంగ్రెస్
- భట్టి విజయం నల్లేరుపై నడకేనా?

మధిరలో గెలుపేవరిది..?

మధిర రాజకీయం రసవత్తరంగా మారింది.. సీనియర్ ఎమ్మెల్యే పై హ్యాట్రిక్ ఓటమి నేత బరిలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ పథకాల భరోసాతో బలం పుంజుకోగా, అధికార పార్టీ అండ, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తోడు ఉండటంతో లింగాల కమల్ రాజ్ గెలుపుపై ధీమాగా ఉన్నారు..

వివరాలు 2లో..

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటేమే నా లక్ష్యం..

- ఆ ఉద్దేశంతోనే పని చేశా
- ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగర ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడేలా, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ నేటి వరకు పని చేశానని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని 10వ డివిజన్ నందు ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు..ఖమ్మం నగర అభివృద్ధి మాత్రమే ఆకాంక్షించానని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి గా ఉన్న కూడా ఖమ్మం నగరం పైనే అత్యధిక ఫోకస్ పెట్టి హైద్రాబాద్ మహానగరం లో వస్తున్న పనులన్నీ ఇక్కడ అమలు చేయడం జరిగింది. అభివృద్ధి చేసినం అని భావించకుండా ఇదే నగరంలో సైకిల్ పై ఇంటింటికీ వెళ్ళి వాళ్ళ సమస్యలు క్షేత్ర స్థాయిలో వెళ్ళడం ద్వారానే పారిశుధ్యం సమస్యకు సమూలంగా పరిష్కరించగలిగినం. ఉమ్మడి ఖమ్మం జిల్లా యువత కోసం ఇక్కడ ఐటీ హబ్ నిర్మించి ప్రత్యక్ష, పరోక్షం గా వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. నా చేతిలో ఉన్న ప్రతి పనిని చేయడంతో పాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అండగా ఉన్నామని చెప్పారు.

2లో..

బందిపోట్లు మేమా..? మీరా..?

- భూ కబ్జాలు చేస్తున్నదేవ్వరు.?
- బరాబర్ పట్టపగలు మీ ముందొచ్చాం. విజయం సాధించి తీరుతాం
- దేశానికి పాఠాలు నేర్పిన నాయకుడు ఎన్టీ రామారావు
- మంత్రికి షాక్.. రఘునాథపాలెం ఎంపీపీ కాంగ్రెస్‌లో చేరిక

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మేము బందిపోట్లమా..? మీరా..? భూ కబ్జాలు చేస్తున్నదేవ్వరు..? మచ్చలేని నాయకత్వం ఎవరిది..? దొంగలేవ్వరు.. అర్ధరాత్రి తిరిగేదేవ్వరు..? పట్టపగలు తిరుగుతున్నదేవ్వరు..? మేమైతే పట్టపగలే వచ్చాం.. ప్రజలను కలుస్తున్నాం.. ఓట్లేయమని, ఆశీర్వదించాలని కోరుతున్నాం.

3లో..

పాలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం

కార్యకర్తలందరు సైనికుల్లా పనిచేయండి

ధర్మతండా,చింతలతండా,దేవునితండా,గోపాలరావుపేటలో బూత్ కమిటీ ఎన్నిక

కూసుమంచి,అక్టోబర్ 20(విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కచ్చితంగా గెలవబోతున్నారని కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్‌లు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య జోస్యం చెప్పారు.

3లో..

మధిరలో గెలుపేవరిది..?

కాగా ప్రభుత్వ వ్యతిరేక ఓట్ల శ్రీరామ రక్ష అనుకుంటున్న కాంగ్రెస్అభ్యర్థి.. సీనియార్టీతో గెలుపు రేసులో ఉన్నారు భట్టి విక్రమార్క. ఒక వైపు తుమ్మల, పొంగులేటి రాకతో జోష్ లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి.. మరో వైపు సీఎం రేసు గుర్ర మంటూ జరుగుతున్న ప్రచారంతో గెలుపు నల్లేరు మీద నడకేనా..? అనే ప్రచారం జరుగుతోంది.. రాబోయే ఎన్నికల్లో మధిర ప్రజలు ఎలాంటి విజయాన్ని అందించబోతున్నారనే విషయంపై 'విజయం' విలేకరి అందించే ప్రత్యేక కథనం.

(బోనకల్-విజయం న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా అందరి చూపు మధిర నియోజకవర్గ పైనే ఉంది. కాంగ్రెస్ పార్టీకి సీఎం రేసులో ఉన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మధిర నుంచి నాల్గొవ సారి బరిలో నిలుస్తుండగా, వరసగా మూడు సార్లు ఓటమిపాలైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తిరిగి నాల్గొవ సారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు. అయితే మధిర నియోజకవర్గం నుంచి టీడీపీ, వైఎస్ఆర్ టీపీ, బీజేపీ పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో నిలిచినప్పటికి కచ్చితంగా ఇద్దరి మద్యనే పోటీ ఉండే అవకాశం ఉంది. 2009 ఎన్నికల నుంచి 2018 ఎన్నికల వరకు వరసగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భట్టి విక్రమార్క బరిలో నిలిచి వరస విజయాలతో హ్యాట్రిక్ సాధించారు. గతంలో సీపీఎం పార్టీకి కంచుకోటగా ఉన్న మధిర నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మార్చేశారు. దీంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ బలమైన పార్టీగా స్థిరపడింది. అంతే కాకుండా సీఎల్పీ నేతగా ప్రమోషన్ రావడం, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండటం, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించడం, నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటనలు చేయడం, సైకిల్ యాత్ర, బస్సు యాత్ర, పాదయాత్రలను నిర్వహించడం, కార్యకర్తల్లో జోష్ నింపడం జరిగింది. ఖమ్మం జిల్లాలోనే బలమైన, జనబలం కల్గిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ, కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో మధిర నియోజకవర్గంలో మరింత స్ట్రాంగ్ పార్టీగా మారింది.. ఇప్పుడు బలమైన పార్టీగా, విజయానికి కేంద్రంగా నిలిచింది.

సీఎం రేసులో భట్టి..?

సీఎల్పీ నేతగా రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయడం, మంచి గుర్తింపు రావడంతో సీఎం రేసులో రేసుగుర్రం అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. మధిర నియోజకవర్గం నుంచి భట్టిని గెలిపిస్తే అదృష్టం బాగుంటే సీఎం అయ్యే అవకాశం ఉందని, తద్వారా మధిర నుంచి సీఎంగా పనిచేసే అవకాశం వస్తుందనే చర్చ జరుగుతుంది. సీఎల్పీ నేతగా ఉన్న భట్టి విక్రమార్క మరోసారి విజయం సాధిస్తే సీఎం రేసులో ఉంటారని మధిర నియోజకవర్గంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వరసగా మూడు సార్లు గెలిపించిన మధిర ప్రజలు, నాల్గొవ సారి గెలిపిస్తే కచ్చితంగా సీఎం అవకాశం వస్తే మధిర నియోజకవర్గం అద్భుతమైన డెవలఫ్ అవుతుందని భావిస్తున్నారు. మొదటి సారి విజయం సాధించిన భట్టి విక్రమార్క ప్రభుత్వ విఫ్ గా, అసెంబ్లీఉప సభాపతిగా, మూడవ సారి గెలిపించినందుకు సీఎల్పీ నేతగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు రాష్ట్రంలో మెరుగైన స్థానాన్ని కల్పించింది కాంగ్రెస్ పార్టీ. అంతే కాకుండా కష్టకాలంలో కూడా పార్టీని వీడకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని కాపాడుకుంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో ప్రజల మన్నలను పొందారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర పార్టీని మరోకోణంలో నిలబెట్టాయి. ఆ అనుభవమే భట్టి విక్రమార్కను సీఎంను చేస్తాయనే ప్రచారం జరుగుతోంది.. అందుకే మధిర నియోజకవర్గ ప్రజలు కూడా అదే ఆలోచిస్తున్నారు.

ఆరు గ్యారంటీ కార్డులే శ్రీరామరక్ష

కాంగ్రెస్ పార్టీ అద్భుతంగా ఆలోచించి ఆరు గ్యారంటీ కార్డులను తెలంగాణ ప్రజలకు అందిస్తామని ప్రకటించింది. ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీ కార్డులను అమలు చేస్తామని హామినిచ్చింది. అంతే కాకుండా రూ.2లక్షల రైతు రుణమాఫీ, వడ్డిలేని రుణాలు, రూ.500కే గ్యాస్, నిరుద్యోగులకు రూ.4500 నిరుద్యోగ భ్రుతి, 2లక్షల ఉద్యోగాల భర్తి పథకాలు ప్రజలను అకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా అడబిడ్డకు పెళ్లి అయితే రూ.1లక్షతో పాటు తులం బంగారం పథఖాన్ని అమలు చేస్తోంది. ఈ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ను గెలిపిస్తాయా..?

మధిర నియోజకవర్గం నుంచి మరోసారి లింగాల కమల్ రాజ్ బరిలో నిలుస్తున్నారు. ఆయన ఇప్పటికే మూడు సార్లు ఓటమి చెందారనే సానుభూతి ఉంది. అధికార పార్టీ అండగా ఉండటంతో పాటు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతుబంధు, రైతు రుణమాఫీ, కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ పండ్ పథకాలు బీఆర్ఎస్ ను గెలిపిస్తాయని మధిర నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. అంతే కాకుండా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపడం కూడా లింగాల కమల్ రాజ్ కు కలిసి వచ్చే అంశాలు. అంతే కాకుండా ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోనే రెండు మండలాల్లో దళితబంధు పథకాన్ని మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ లో అమలు చేయడం గమనర్హం. అలాగే రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మధిర నియోజకవర్గానికి ఇంచార్జ్ గా నియమించడం కూడా లింగాల కమల్ రాజుకు ప్లస్ అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇటీవలే భారీగా చేరికలు జరుగుతున్నాయి. అధికూడా బీఆర్ఎస్కు కలిసి వచ్చే అంశాలు.

సీపీఎంపై కాంగ్రెస్ భవిష్యత్

మధిర నియోజకవర్గంలో సీపీఎం పార్టీ బలంగా ఉంది. గతంలో అనేక సార్లు గెలుచుకున్న సీపీఎం పార్టీ క్రమేపి బలహీన పడినప్పటికి నమ్మిన కార్యకర్తలు నేటికి ఉన్నారు. నియోజకవర్గంలో సీపీఎం పార్టీకి సుమారు 15వేల ఓట్లు ప్రభావం చేయగలిగే అవకాశం ఉంది. అయితే నేరుగా బరిలో నిలిస్తే 5వేల ఓట్లకంటే ఎక్కువ వచ్చే అవకాశం లేదు. కానీ 15వేల ఓట్లపై ప్రభావం చేసే అవకాశం ఉంది. అందుకే సీపీఎం పార్టీతో పొత్తు ప్రస్తావన చాలా కీలకంగా మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉంటే కచ్చితంగా ఆ పార్టీకి మరింత బలం చేకూరే అవకాశం ఉంది.

గెలుపుపై ఎవరి ధీమా వారిదే..?

నియోజకవర్గంలో డబ్బు రాజకీయం కంటిమీద కుంకు లేకుండా చేస్తుంది. రైతులు, సామాన్య వర్గాల ప్రజలు ఈ ఎన్నికల్లో అభ్యర్థుల తలరాతలను మార్చను న్నారు. వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని తనను గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలతో మధిర నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి తీరుతానని లింగాల కమల్ రాజు పదేపదే ప్రచారం చేస్తున్నారు. భట్టి విక్రమార్క కూడా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తన విజయం నల్లేరు మీద నడికేనని బిఆర్ఎస్ లోకి వలసలు పాలపొంగు లాంటివని ఈ నెల రోజుల్లో అసలు సినిమా చూపిస్తానని అనుచరుల వద్ద బలంగా తన ధీమాను వ్యక్తం చేస్తూ 20 నుంచి 30 వేల మెజార్టీతో తన గెలుపు ఖాయమని రాసి పెట్టుకోండి అన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇలా ప్రధాన పార్టీ అభ్యర్థులు ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో నెల రోజులు వేచి చూడాల్సిందే.

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటేమే నాలక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బ్రహ్మాండంగా గెలుపొందుతుందని, ప్రభుత్వం ప్రజలు అందించిన సంక్షేమం ను ప్రజలు గుండెల్లో ఉంచుకున్నారని వివరించారు...ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సరిపుడి రమాదేవి సతీష్, డివిజన్ అద్యక్షుడు పాషా, వంగవీటి శ్రీను, పారా నాగేశ్వర రావు, తాళ్లూరి దిలీప్, జాబిశెట్టి శ్రీనివాస్, అప్పారావు, పగడాల నాగరాజు,

బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతి

ఖమ్మం నగర గ్రెయిన్ మార్కెట్ ట్రాలీ వర్కర్స్ యూనియన్(బీఆర్ఎస్ కేవీ) అధ్యక్షుడు నున్నా మాధవ రావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు..ఈ సందర్భంగా కార్మికులు, నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ కే తమ ఓటు అని మూకుమ్మడి ప్రమాణ స్వీకారం చేశారు. ఖమ్మం నగరం యావత్ నా కుటుంబం గా భావించాం కాబట్టే వన్ టౌన్, టూ టౌన్, తో పాటు త్రీ టౌన్ ను కూడా సమానంగా అభివృద్ధి చేయడం జరిగిందని.. గోళ్ళపాడు ఛానల్ అభివృద్ధి, ఆధునీకరణతో ఒక్క అడుగు ముందే ఉందన్నారు. ఇక్కడ పని చేస్తున్న కార్మికులకు అన్ని సందర్భాల్లో అండగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని వారి గడపకు తీసుకెల్లి స్వయంగా అందజేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని, అందుకే వారికి వివిధ సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టి అందిస్తున్నామని చెప్పారు. మార్కెట్ కు ఇబ్బందులు, భంగం కలిగించే ప్రయత్నం ఎవ్వరు చేసినా ఉపేక్షించేది లేదని, ముల్లు కర్ర పట్టుకుని కాపలాగా ఉన్నామని అప్పుడు చెప్పిన ... ఇప్పుడు కూడా చెప్తున్నానని అన్నారు.. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఇక్కడి నుండి తరలించడానికి ఎవరు ప్రయత్నం చేశారో ప్రజలకు తెలవదా.. పట్టు బట్టి కోట్లాడి ఆపింది నేను.. ఇక్కడ పని చేస్తున్న కార్మికుల విజ్ఞప్తి మేరకు అపడం కార్మికులకు, వ్యాపారులు తెలుసు అని అన్నారు. ఇదే మార్కెట్ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు నిధులతో మార్కెట్ అభివృద్ధి చేయడం జరిగిందని, ఇంకా చేస్తామని హామీ ఇచ్చారు. త్రీ టౌన్ ప్రాంతంపై అనేక దశాబ్దాలు గా ఉన్న వివక్షను తోలగించింది బీఆర్ఎస్ ప్రభుత్వం.. వచ్చే ఎన్నికల్లో కార్మిక పక్షపాతి మన బీఆర్ఎస్ ప్రభుత్వం కు అందరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణా రావు, పగడాల నాగరాజు, తోట వీరభద్రం, యర్రా అప్పా రావు, మన్నెం కృష్ణ, మరాఠీ యాదయ్య, పత్తిపాక రమేష్, కృష్ణ, మోటే కుమార్, కోడి లింగయ్య, మాటేటి నాగేశ్వర రావు, దడవాయి కార్మికులు, మార్కెట్ కార్మికులు తదితరులు ఉన్నారు.

10వ డివిజన్
ఆత్మీయ సమ్మే

బందిపోట్లు మేమా..? మీరా..?

(మొదటిపేజీ తరువాయి..)

పట్టపగలే మీ ముందుకోచ్చాం.. కచ్చితంగా విజయం సాధిస్తామని మంత్రి పువ్వాడ వ్యాఖ్యలపై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఖమ్మం పట్టణ సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకట వెంకట చౌదరి నివాసంలో ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి ఆఫీస్ ప్రాంతంలోని దాదాపు 200 కుటుంబాలు తుమ్మల గెలుపుకై కృషి చేస్తామని, వారి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుమ్మల మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టెందుకే నేను వచ్చాను మీ పిల్లలు విదేశాలలో ఉంటే మీరు ఇక్కడ ప్రశాంతంగా ఉండాలని నా కోరిక. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎంతో భయాందోళనతో జీవనం సాగిస్తున్నారని. ఆ భయాన్ని పారదోలి ఎందాకైనా మీ వెంట ఉంటానని అన్నారు. ఖమ్మం పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త బొల్లి శెట్టి. నాగేశ్వరరావు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన తుమ్మల నాగేశ్వరరావు ఈ సమావేశంలో 20 కుటుంబాలు ఏకగ్రీవంగా తుమ్మల గారిని బలపరుస్తూ నిర్ణయం తీసుకున్నారు ఈ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ గడ్డ ఉద్యమాల గడ్డ బ్రిటిష్ వారితో పోరాటంలో గాని నిజాం నవాబులపై పోరాటంలో గాని వెనకాడని గడ్డ ఖమ్మం.

ఈ ప్రాంతంలో సైకోలకు శాడిస్టుకు తావు లేదు.

ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవంతో బతకాలని ఎవరికి భయపడే ప్రసక్తి లేదని. ఒక్క నెల తర్వాత మన ప్రభుత్వం వస్తున్నది వీరికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ, సాదు రమేష్ రెడ్డి, కమర్థపు మురళి, , చావ నారాయణరావు,, పొట్ల వీరేంద్ర, దీపక్ చౌదరి, జంగం భాస్కర్,,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పువ్వాడకు బిగ్ షాక్..

రఘునాథ పాలెం బిఆర్ఎస్ యంపిపి భూక్యా . గౌరి, పాపటపల్లి మాజీ సర్పంచ్ లాలు, రాజీనామా తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీనారాయణ దయాకర్ రెడ్డి, తదితరుల సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న ఏకైక మండలంగా ఉన్న రఘునాథపాలెం. ఉన్న ఏకైక యంపిపి రాజీనామా చేయడంతో షాక్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నానరు. ఖమ్మం పట్టణ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ కుమ్మరి ఇందిరా,వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీని వీడి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఖమ్మం పట్టణ 8 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ లకావత్. సైదులు నివాసంలో .తుమ్మల సమక్షంలో వివిధ పార్టీల డివిజన్ కమిటీ నాయకులు. కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఖమ్మం పట్టణ మూడో డివిజన్ కార్పొరేటర్ మలీదు. జగన్ గారిని



వారినివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చోటే బాబా, ఖమ్మం పట్టణ ప్రముఖ వైద్యులు వై వి రామారావు, ఆంధ్రజ్యోతి, ఖమ్మం పట్టణ ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మదన్ సింగ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనం. నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గిరిజన బిడ్డ సోమల నాయక్, ఖమ్మం పట్టణంలోని 56వ డివిజన్లో నిర్వహించిన బతుకమ్మ పండుగ వేడుకలలో తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మున్సిపల్ వర్కర్లు ను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. మంకిని శీను, రమేష్, బిక్షపతి రాథోడ్, రాజేష్ నిర్వహించినటువంటి బతుకమ్మ వేడుకలలో తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని పూజ నిర్వహించారు. ఖమ్మం పట్టణంలోని బోసు బొమ్మర్ది సెంటర్ నుండి పంపింగ్ వెల్ రోడ్డు వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వర రావు, వల్లపు ఉపేందర్ లక్కీ డీజే కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ఖమ్మం పట్టణంలోని నరసింహ స్వామి టెంపుల్ పక్కన నిర్వహించిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాల పూజా కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు పూజలు చేశారు.

పాలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం

(మొదటిపేజీ తరువాయి..)

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పరిధిలో జీళ్ళచెరువు, కేశ్వాపురం, ధర్మతండా పంచాయతీల క్లస్టర్ స్థాయిలో గ్రామస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో జరిగింది. ధర్మతండా, దేవునితండా, చింతలతండా, గోపాలరావుపేట గ్రామాల్లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించగా, క్లస్టర్ ఇంచార్జ్ లు ఇంటూరి పుల్లయ్య, పెంద్ర అంజయ్య, మండల ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ దొంగ హామిలతో ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన చేస్తున్నారని, గడిచిన పదేళ్లలో ప్రజలకు న్యాయం చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసిందన్నారు. అంతే కాకుండా మహిళలకు ఉచితబస్ ప్రయాణం, ఆడబిడ్డకు పెళ్లి జరిగితే రూ.1లక్షతో పాటు తులం బంగారం, రైతులకు రూ.2లక్షల ఒకే సారి రుణమాఫీ, రూ.15వేల రైతు బంధు, కౌలు రైతులకు రైతు బంధు వర్తింపు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించబో తుందన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించలేని విధంగా గ్యాస్ రూ.500లకే అందిస్తుందన్నారు. నిత్యావసర ధరలను అదుపు చేస్తామని హామినిచ్చారు. వికలాంగులకు, పింఛన్ దారులకు రూ.4వేలను అందించనుందన్నారు. ఇంతటి అద్భుతమైన పథకాలను కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని, ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలను తెలియజేసి ప్రచారం చేయాలని కోరారు. ఈ 40 రోజుల పాటు అద్భుతంగా ప్రతి కార్యకర్త సైనికుళ్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ లో 10 మంది సభ్యులను ఎన్నుకుని వారికి రాబోయే ఎన్నికల్లో పనిచేసే విషయంపై దశాదిశా నిర్దేశం చేశారు. పలు అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కేశ్వాపురం ఇంచార్జ్ సర్పంచ్ ధరావత్ కోటమ్మ,భద్ర, సోసైటీ డైరెక్టర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, పోటు తిరుమలరావు, ఇంటూరి నారాయణరావు, మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్ నాయక్, ధరావత్ క్రిష్ణ, కిషన్, లక్ష్మణ్, రాంబాబు, జర్పుల సురేష్, రామోజీ, నాగేశ్వరరావు, సుమన్, కిషన్ నాయక్, సోసైటీ డైరెక్టర్ ఉపేందర్, గాదె ఉపేందర్, బత్తుల కన్నయ్య, ఇంటూరి క్రిష్ణయ్య, నల్లమల గోపి, నల్లమల శేఖర్ రావు, పోటు నాగేశ్వరరావు, ఇంటూరి సుదీర్ తదితరులు హాజరైయ్యారు.

సుజాతనగర్ మండల BRS పార్టీ

వనమాను మంచి మోజారిటీతో గెలిపించాలి

సుజాతనగర్ ముఖ్య నాయకుల సమావేశంలో ఖమ్మం ఎంపీ నామ పిలుపు

(కొత్తగూడెం-విజయం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీ నామ నాగేశ్వరరావు హాజరయి మాట్లాడారు. ఈ దఫా ఎమ్మెల్యే వనమా నాగేశ్వర్రావుని మంచి మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవటం తథ్యమన్నారు. తాను ఎంపీ అయినా... వనమా ఎంఎల్ఏ అయినా కార్యకర్తలు రాత్రి, పగలు పని చేయడం వల్లనే సాధ్యం అయిందన్నారు. సుజాతనగర్ మండలం నుండి మంచి మోజారిటీ ఇచ్చారన్నారు. అందుకు మండల ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్నా పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత పార్టీ కార్యకర్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఏమీ చేయాలో కూడా ఇటీవల మన పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను కూడా ప్రజల్లోకి బలంగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఇచ్చే పెన్షన్ దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత స్థాయిలో లేదన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మరింత పెన్షన్ పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, బత్తుల వీరయ్య, మండే వీర హనుమంతరావు, తులసిరెడ్డి, జేవీఎస్ చౌదరి, భూక్య రాంబాబు, ఎంపీటీసీలు బత్తుల మానస, నరేంద్ర ప్రసాద్, మూడు గణేష్, సర్పంచ్ జైత్రం, కాసుల వెంకట్, టీఏసి మెంబెర్ గుగులోత్ కృష్ణ లతో పాటుగా మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ కమిటీల చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ గల్లంతే..!

- ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లో గెలుపు మాదే
- జిల్లా మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరు సరికాదు
- పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి

(ఖమ్మం రూరల్-విజయంన్యూస్):

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాల సునామీలో బీఆర్ఎస్ గల్లంతు కాబోతోందని పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని సాయి గణేష్ నగర్ రోడ్ నంబర్ -8లో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయాన్ని శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలతో పాటు మిగిలిన ఎనిమిది నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసుకుని ప్రచారం చేస్తారని తెలిపారు. మొత్తం పది స్థానాల్లోనూ హస్తం హవానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక జిల్లా మంత్రి తీవ్ర వ్యాఖ్యలకు తెగబడుతున్నారని విమర్శించారు. బందిపోట్లు అనే పదజాలాన్ని ఉపయోగిస్తున్నారని, పట్టపగలు ప్రజల సమక్షంలో చేరికలు జరుగుతుంటే ఆయన అలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. అహంకార తీరును తట్టుకోలేకనే రఘునాథపాలెం ఎంపీపీ భూక్య గౌరీ కాంగ్రెస్ గూటికి చేరారని, మరింత మంది జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు రాబోతున్నారని అన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల తీరు కూడా సరిగా లేదని విమర్శించారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యాలయం ప్రారంభం

నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా పని చేసి కాంగ్రెస్ను గెలిపించుకుందాం అన్నారు. గ్రామ గ్రామన ప్రజలను చైతన్యపరచాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ నుండి సీనియర్ నాయకులు కోనేరు కిషోర్, బీఆర్ఎస్ నుంచి లక్క రమణారావు, ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి రమేష్, వెన్నపూస సీతారాములు, నెల్లూరి భద్రయ్య, శ్రీను, రాంబ్రహ్మం, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, శ్రీనివాసరావు, భూక్య సీతయ్య, సునిత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే పొంగులేటి పై అసత్యపు ప్రచారాలు

ఓటమి భయంతోనే పొంగులేటి శ్రీనివాస రెడ్డి పై అధికార పార్టీ నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పీఎస్ఆర్ జిల్లా యూత్ అధ్యక్షుడు చంద్రునాయక్, అజ్మీరా అశోక్ నాయక్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం సాయిగణేష్ నగర్ లోని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజక వర్గ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి వేసిన ఓట్లతో గెలిచి అధికార పార్టీలోకి వెళ్లి ఈ రోజు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. గిరిజనులకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రిజర్వేషన్లు ఇచ్చి సముచితం గౌరవం ఇచ్చిందని పేర్కొన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 7 సీట్లు రిజర్వేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పొంగులేటి గిరిజనులను కించి పరిచినట్టుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దమ్ముంటే ఆధారాలను బహిరంగంగా చూపించాలన్నారు. వారు ఎన్ని కుయుక్తులు పన్నినా గిరిజనులు కాంగ్రెస్ పార్టీ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైపే ఉన్నారన్నారు. ఆ నియోజక వర్గంలోని గిరిజనులకు ఉన్న 60వేల ఓట్లలో 40వేల ఓట్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి వేయించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటిని గెలిపిస్తామన్నారు. గిరిజనులపై కపట ప్రేమ చూపిస్తూ ఒక నామినేట్ పదవినైన నియోజకవర్గ వ్యాప్తంగా ఇచ్చారా? అని ప్రశ్నించారు. వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనులను వాడుకుని, అగ్రవర్ణాలకు పెద్దపీట వేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ధరవాత్ బాబు నాయక్, బోడ వెంకన్న, అజ్మీర కిషోర్, బానోత్ భాస్కర్ నాయక్, ధరవాత్ నారాయణ, రూప్సింగ్, బానోత్ సురేష్, భూక్య సర్వర్ సింగ్, బానోత్ శంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి నామ చొరవతో దశబ్దకాల సమస్యకి పరిష్కారం

శాలువ కప్పి సన్మానించిన రైతులు

(ఏన్కూరు-విజయం న్యూస్):

దశబ్దకాలంగా సొంత భూమి పై హక్కులు లేక అధికారులు పత్రాలు ఇవ్వక ఇబ్బంది పడుతున్న మా సమస్యలను ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కారం చేయించిన లోకసభ బిఆర్ఎస్ పక్ష నాయకుడు ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరావు మా దేవుడు అని రైతులు కొనియాడారు. శాలువ కప్పి సన్మానించారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కేంద్రం లోని రైతులు శుక్రవారం ఎంపీ నామ వస్తున్నారని తెలుసుకుని పెద్ద ఎత్తున కదిలి వచ్చారు. వారంతా సన్న, చిన్నకారు రైతులు. తల్లాడ, ఏన్కూరు సరిహద్దుల్లో వారికి సాగు భూమి ఉంది. సాగు చేస్తున్న అధికారులు సాంకేతిక కారణాలు చూపి పాస్‌బుక్ లు ఇవ్వలేదు. పక్క పక్కనే ఉన్న తల్లాడ, ఏన్కూరు రెవెన్యూ అధికారులు ఎవరికి వారు తమ పరిధిలో ఈ భూములు లేవంటూ చెప్పారు. రికార్డ్ లో కూడా నమోదు చేయలేదు. ఈ నేపథ్యంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, రైతులు ద్వారా సమస్యలు తెల్సుకున్న ఎంపీ నామ నాగేశ్వరరావు కలెక్టర్ ధృష్టికి స్వయంగా తీసుకెళ్లారు. సమస్యను పరిష్కారించాలని సూచించారు. ఎంపీ కృషితో స్పందించిన కలెక్టర్ వీపీ గౌతమ్ సర్వే చేయించి ఏన్కూరు రెవెన్యూ కార్యాలయం ద్వారా పాస్‌బుక్‌లు ఇప్పించారు. దీంతో రైతుల ఆనందానికి అవధులు లేవు. ఏన్కూర్ పర్యటనలో ఉన్న ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలిసి కొన్నేళ్ళ సమస్యను పరిష్కరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నామ వెంట వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, వైరా అసెంబ్లీ బి.ఆర్.ఎస్ అభ్యర్థి మదన్ లాల్, రైతు బందు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఏన్కూరు బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సైదులు, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మోరాంపూడి ప్రసాద్ రావు, కాపా మురళి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలు నాయక్, గార్ల ఒడ్డు ఉప సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, మాజీ ఎంపీటీసీ ఎస్ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు బాజి, వినోద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కాళేశ్వరరావు తదితరులు ఉన్నారు.

శెట్టిపల్లి రాధమ్మకి ఎంపి నామ పరామర్శ

బిఆర్ఎస్ లోక్ సభా పక్షనేత ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు శుక్రవారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, వైరా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గార్లతో కలిసి ఏన్కూర్ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు గారి సతీమణి గార్ల ఒడ్డు ఎంపీటీసీ శెట్టిపల్లి రాధమ్మ ను పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల ఒక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న రాధమ్మ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. నామ వెంట రైతు బందు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఏన్కూరు బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సైదులు, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మోరాంపూడి ప్రసాద్ రావు, కాపా మురళి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలు నాయక్, గార్ల ఒడ్డు ఉప సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, మాజీ ఎంపీటీసీ ఎస్ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు బాజి, వినోద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కాళేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, 45 డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్
- పెవిలియన్ గ్రౌండ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఖమ్మం, అక్టోబర్ 20(విజయంన్యూస్):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, 45 డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ అన్నారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెవిలియన్ గ్రౌండ్లో బతుకమ్మ సంబరాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. మహిళా వాకర్స్ అందరూ ఉదాయాన్నే వచ్చి గౌరమ్మను వివిధ పూలతో అలంకరించ బడిన బతుకమ్మలను భక్తి ప్రపత్తులతో పూజించి, బతుకమ్మ పాటలకు చిన్న, పెద్ద తేడా లేకుండా సంతోషంగా నృత్యం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు వాయనం, ప్రసాదాలను అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొండమీది వెంకట్, పిల్లి సుదర్శన్, శొంటి వెంకట్, రాకం శ్యామ్ బాబు, దామోదర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గణేష్, సత్యం, వెంకట్ బాబు, అంబాల వెంకటేశ్వర్లు, జ్యోతి, మచ్చలక్ష్మి, మాధవి, సభిత, రాణి, ప్రమీల, కళ తదితరులు పాల్గొన్నారు.

వైరా టిక్కెట్ కాంగ్రెస్‌కే కేటాయించాలి

పొత్తుల్లో ఇతర పార్టీలకు కేటాయించోద్దు

వైరాలో కాంగ్రెస్ జయకేతనం ఎగరేస్తుంది

ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు, పీసీసీ సభ్యులు మాలోతు రాందాస్ నాయక్

(వైరా-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లాలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా వుంది పొత్తులో ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి కేటాయించోద్దు., కాంగ్రెస్ పార్టీ కే కేటాయించాలని వైరా నియోజకవర్గ పీసీసీ సభ్యులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాలోతు రాందాసు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైరా నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉంది. 2018 ఎన్నికల్లో కూడా సీపీఐ పార్టీకి పొత్తుల్లో భాగంగా టిక్కెట్ ఇచ్చారు. దీంతో కాంగ్రెస్ నుంచి టిక్కెట్ ఆశించిన రాములు నాయక్ స్వతంత్ర అభ్యర్థి బరిలో నిలిచి గెలిచారు. ఇప్పుడు కూడా వైరా టిక్కెట్ ను సీపీఎంవాళ్లు అడుగుతున్నారని తెలుస్తోంది. సీపీఎం పార్టీతో పొత్తు సంతోషకరమై అయినప్పటికి వైరాలో సీపీఎంకు బలం లేదు. కాంగ్రెస్ కు బీఆర్ఎస్ ను ఎదుర్కోని ఓడించే బలం ఉంది. అందుకే సీపీఎం వాళ్లు కూడా ఆలోచించి వైరాకు కాంగ్రెస్ ను పోటీ చేసే అవకాశాలు వదిలేయాలని రాందాస్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ అదిష్టానం కూడా సుదీర్ఘంగా ఆలోచించి సర్వేలు చేయించి వైరాకు కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరారు. వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు అధ్వర్యంలో వైరా నియోజకవర్గ ఐదు మండలాల ముఖ్య నాయకులు నియోజకవర్గ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి మాట్లాడుతూ.... వైరా నియోజకవర్గలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గం లో రాని మేజరిటి వైరా నియోజకవర్గ భారీ మెజారిటతో గెలుస్తుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ కే టికెట్ కేటాయించాలి అది కూడా గెలుపు గుర్రమైన మాలోత్ రాందాస్ నాయక్ కి కేటాయించాలి ఏఐసీసీ కి పిసిసి కి జిల్లా పార్టీ కి డిమాండ్ చేశారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ పెంచున్న రాందాస్ నాయక్ అయితేనే గెలుస్తారు ఏ ఇతరులకు టికెట్ కేటాయించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఈ టికెట్ నీ కోల్పోవాల్సి వస్తుంది అని కచ్చితంగా గెలుపు గుర్రం రాందాస్ నాయక్ కు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణా ప్రసాద్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్ బత్తుల గీత, పాలేటి నరసింహా రావు, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, గొల్లపూడి కృష్ణారావు, పట్టపల్లి శ్రీను, పనితి శ్రీను, బొడ్డు కృష్ణయ్య, పుష్పలత, గద్దె నీరజ, బాలమ్మ, మేదరి టోనీ, హీరాలల్, భీముడు నాగవేణి, నరసింహరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రోహిత్, నరేష్, పెద్దయెత్తున ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారము

- మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చనలు.

- విద్యుత్ కాంతులతో అమ్మవారి రథోత్సవము.

- శోబా యాత్రను ప్రారంభించి పాల్గొన్న మంత్రి పువ్వాడ దంపతులు..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుట్టల బజార్ లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వాసవీ మాత శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారముతో దర్శనమిచ్చారు. మహిళా భక్తులచే నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలు "కార్యక్రమంలో మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్, వసంత లక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం మేళతాళములతో విద్యుత్కాంతి దీపాల మధ్య అమ్మవారు వెలుగొందారు. అశేష భక్తజన సందోహంతో , మాలధారణ వాసవి మాతలతో నగర సంకీర్తన, మహిళల కోలాట ప్రదర్శనలతో అమ్మవారి రథోత్సవ శోబాయాత్ర ను మంత్రి పువ్వాడ ప్రారంభించి పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో మేయర్ పునుకొల్లు నీరజ, పగడాల నాగరాజు, వేములపల్లి వెంకన్న బాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేవత అనిల్ కుమార్, కోశాధికారి కొత్తమాసు హేమ సుందరరావు, ఉపాధ్యక్షులు గోళ్ళ భాస్కరరావు, బిజ్జల ఈశ్వర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరశెట్టి పూర్ణచందర్రావు, మద్ది వెంకట వీరభద్రరావు, సహాయ కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, అనుమోలు రమేష్, యర్రమళ్ళ సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

హాజరైన కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 20(విజయంన్యూస్):

నూతన కలెక్టరేట్‌లో ప్రతిరోజూ వినూత్నంగా జరుపుకుంటున్న బతుకమ్మ వేడుకలు శుక్రవారం మహిళా ఉద్యోగులు సంబురంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబరాల్లో ఎన్నికల భావనతో చేపట్టిన బతుకమ్మ లతో మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. సి విజిల్ ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి డౌన్లోడ్ చేసుకోవాలని, యువత కు అవగాహన కల్పించి డౌన్లోడ్ చేయించాలని అన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను ప్రతిఒక్కరు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి డిఆర్డీఓ విద్యాచందన,జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, డిడబ్ల్యూఓ సుమ, జిల్లా అధికారులు, మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

శెట్టిపల్లి రాధమ్మకు ఎంపీ నామ పరామర్శ

ఏన్కూరు, అక్టోబర్ 20 (విజయం న్యూస్):

లోక్ సభ బిఆర్ఎస్ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సతీమణి రాధమ్మను వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, మాజీ ఎమ్మెల్యే, వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బానొత్ మదన్ లాల్‌లతో కలిసి పరామర్శించారు. రాధమ్మకు ఇటీవల ఆపరేషన్ జరగగా ఆమె త్వరలోనే కోలుకోవాలని నామ అకాక్షించారు. పరామర్శలో రైతుబంధు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు బానోత్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, ఉప సర్పంచ్ పటాన్ మజీద్ ఖాన్, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మోరాంపూడి ప్రసాద్ రావు, కాపా మురళి, కృష్ణ తదితరలు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న విజయబాయి

ఏన్కూరు, అక్టోబర్ 20(విజయం న్యూస్):

మండల పరిధిలోని జన్నారం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విజయభాయిను శాలువాతో సన్మానించారు. అనంతరం జన్నారం, ఎస్టీ కాలనీలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర, నాయకులు గిద్దగిరి సత్యనారాయణ, ముక్తి వెంకటేశ్వర్లు, సక్రు నాయక్, దళపతి భువనేశ్వర్ రాజు, పూర్ణకంటి మైసారావు, నల్లమల శివకుమార్, నరేష్ జాదవ్, గూగులోతు శోభన్ నాయక్, యోహాన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఏన్కూరు, అక్టోబర్ 20(విజయం న్యూస్):

బతుకమ్మ వేడుకలు శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఐకెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల ఫోటోలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఓటర్లను చైతన్యపరచడానికి సి విజిల్, కొత్తగా ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి రీజనల్ మేనేజర్ రవీందర్ నాయక్, ఐకెపి ఏపిఎం హరి నారాయణ, తాహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేఖబా యి, వెలుగు సీసీలు వెంకట్, చారి, సుమ, మనీ, అమర నే ని సుశీల, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందులో కారు బేజారు..

- కొనసాగుతున్న వలసల పరంపర
- మొన్న బయ్యారం, నిన్న ఇల్లందు రేపు గార్లలో
- ముకుమ్మడి రాజీనామాలకు సిద్ధమైన బీఆర్ఎస్ నేతలు
- సుమారు 5000 మంది పొంగులేటి, కోరం ఆధ్వర్యంలో చేరికలు
- వార్ వన్ సైడే అవుతుందని విశ్లేషకులు అంచనా

(ఇల్లందు-విజయం న్యూస్):

ఇల్లందులో కాంగ్రెస్ లో జోష్ కనబడుతుంది. మొన్న బయ్యారం, నిన్న ఇల్లందు.. రేపు గార్ల.. ఎక్కడ చూసిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గులాబీ నుండి హస్తం వైపు పరుగులు తీస్తున్నారు. జై కాంగ్రెస్ అంటు గులాబీ గుడ్ బై చెప్పి కాంగ్రెస్ జెండా ఎత్తుతున్నారు.. కోరం కనకయ్యకు సంపూర్ణ మద్దతు చెబుతున్నారు.. ఫలితంగా ఇల్లందు నియోకజవర్గంలో కాంగ్రెస్ దూకుడు పెంచిందనే చెప్పాలి.. ఇల్లందు నియోజకవర్గ పరిస్థితులపై పూర్తి వివరాల్లోకి వెళ్తే

మొన్నటి వరకు బిఆర్ఎస్ లో ఆ సమ్మతి లేదు. ఇప్పుడు నివ్వురుగప్పిన నిప్పులా తయారైంది. ఏకంగా స్థానిక ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు వ్యతిరేక జెండా ఎగరవేస్తున్నారు. అది కాస్త నియోజకవర్గ వ్యాప్తంగా షురూ అయింది. ఎమ్మెల్యే దంపతులను టార్గెట్ చేస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు రాజీనామా బాటపడుతున్నారు.. ఇటీవలే నియోజకవర్గ పరిధిలోని బయ్యారం మండలంలో 20 మంది ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాజీనామాలు చేశారు. అంతటితో ఆగలేదు. ఇల్లందు పట్టణ మండలం పట్టణంలో భారీ ఎత్తున కారు పార్టీ నుంచి కాంగ్రెస్ వైపు పరుగులు తీశారు. చేతి గుర్తుకే జై కొడుతున్నారు. రెండు,మూడు రోజులలో గార్ల లో మొత్తం కారుకు రివర్స్ అయ్యే పరిస్థితి ఎదురైంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు తెలుస్తుంది .మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో సుమారు 5000 మంది చేరేందుకు సన్నద్ధం చేస్తున్నారు. అంతేకాకుండా కామేపల్లి మండలం కాంగ్రెస్ వైపు తిప్పేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రేపో, మాపో టేకులపల్లి మండలం పై కాంగ్రెస్ నేతలు గురి పెట్టారు. ఈ పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ గెలుపు ఏకపక్షమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు..

దూసుకుపోతున్న కోరం కనకయ్య:

జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ప్రతిగడపను తడుతున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. కాంగ్రెస్ ఓటేయాలని భవిష్యత్ కాంగ్రెస్ తోటే ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. పూలతో స్వాగతించి నెత్తుట తిలకం దిద్ది మహిళలు హారతిరిస్తున్నారు. ఈ నేపథ్యాన్ని బట్టి చూస్తే కోరం కనకయ్య గెలుపు అనివార్యం అనిపిస్తుంది .సీఎం కేసీఆర్ వచ్చి చైర్ వేసుకున్న కాంగ్రెస్ గెలుపు స్పష్టమవుతుంది. ఆయన వెంట పెద్ద ఎత్తున బలగం కదులుతుంది. డోర్ టు డోర్ ప్రచారం రోజుకు ఐదు గ్రామాలకు జరుగుతుందంటే ఆశ మాసి కాదు ఎలక్షన్ నాటికి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గడపకు కోరం కనకయ్య వెళ్లాలని నిశ్చయించుకున్నారు. ఈ నేపథ్యాన్ని చూస్తే అది పార్టీలు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చాయి .గెలుపు సాధ్యం కాదని కోరమును ఓడించడం అసాధ్యమని నిర్ణయానికి వచ్చాయి .ఎలక్షన్ నాటికి ఏం జరుగుతుందో వేచి చూడాలి. అయితే మెజార్టీ పైనే ఎక్కువ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ విజయం కాంగ్రెస్ విజయం ఏకపక్షం అయినప్పటికీ మెజార్టీ పైనే అందరూ ఆసక్తి చూపుతున్నారు. అందులో కొందరు 20వేలకు పైగా చిలుక ఉంటుందని అంచనా వేస్తున్నారు. చూద్దాం ఎలక్షన్ వరకు..

తెలంగాణ ప్రభుత్వం
General Elections to TSLA, 2023
Training to ... MTs & Sector Officers on PO ... Training.

అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

ఎన్నికల అధికారులతో కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 20(విజయంన్యూస్):

అధికారులు శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్ ల సీటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3లు ఎన్నికల సందర్భంలో ఏఏ విధులు నిర్వర్తించాలో మార్గద ర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సంఘం చే జారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికార యంత్రాగం

సమీక్షిస్తున్న కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 20(విజయంన్యూస్):

జిల్లాకు కేటాయించిన ఇవిఎం ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు కేటాయించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్లను మొదటి రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు తెలిపారు. జిల్లాకు ఎన్నికల సంఘం నుండి 3002 బ్యాలెట్, 2390 కంట్రోల్ యూనిట్లు, 2343 వివిప్యాట్లు కేటాయించగా, ఫస్ట్ లెవల్ చెకప్ తర్వాత 2899 బ్యాలెట్, 2289 కంట్రోల్ యూనిట్లు, 2242 వివిప్యాట్ లు పనిచేయునవి గుర్తించి వాటిని జెడ్పి లోని గోడౌన్ లో పటిష్ట బందోబస్తు తో భద్రపరచామన్నారు. జిల్లాలో 1455 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 355, పాలేరులో 289, మధిరలో 268, వైరాలో 252, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 291 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొదటి రాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను బట్టి బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు తో పాటు బఫర్ గా 25 శాతంతో, వివిప్యాట్లు సంఖ్యతో పాటు బఫర్ గా 40 శాతం కేటాయించనున్నట్లు ఆయన అన్నారు. మొదటి రాండమైజేషన్ వచ్చిన ఇవిఎం లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ నుండి తీసి, గట్టి పోలీస్ భద్రతతో సంబంధిత నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. 3 సార్లు రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టి, మూడవసారి చేపట్టిన ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల అంగీకారంతో కలెక్టర్ ఆమోదించారు.

సత్తుపల్లి పట్టణంలో 190 వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఈ నెల 4న తుది పబ్లికేషన్ పిదప 16 వందల పైచిలుకు ఓటర్లు ఉండగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఆక్జిలరి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రచారం ప్రారంభం అయినందున ప్రచార అనుమతులకు సువిధ పోర్టల్ లో 48 గంటల ముందుగా దరఖాస్తులు చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల వ్యయ నియంత్రణకు ప్రచార ఖర్చులు ఖరారుచేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా ఇవ్వాలన్నారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, అందరికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. క్రొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు అక్టోబర్ 30 వరకు సమయం ఉన్నట్లు, ఇంకనూ నమోదు కానీ ఓటర్లు ఉంటే, వెంటనే నమోదు చేయించాలని కలెక్టర్ అన్నారు.